క్లుప్తంగా

దరఖాస్తు గడువు పొడిగింపు

భువనగిరి : సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ శ్రీరాం శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్య తీసుకోవాలని వినతి

బీబీనగర్: రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్య తీసుకోవాలని వైఎస్సార్‌టీపీ నాయకులు శనివారం మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా జీఎం తేజోనిధికి వినతి పత్రం అందజేశారు. జాతీయ రహదారిపై ప్రధాన చౌరస్తాల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అతహర్, నాయకులు సాయి, నివాస్, వాహెద్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల శశాంక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.48వేల చెక్కును శనివారం బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బర్ల నాగార్జున, ఎండీ సలీం, సత్తయ్య, అరుణ్, శేఖర్, శంకరయ్య, ఖలీమ్, యాదయ్య, చందు, మహేష్, సురేష్, బీరప్ప, సాయి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన సీహెచ్ అజయ్‌కి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 30వేల చెక్కును శనివారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీడీ శ్యామలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలో 2500 మంది పశుమిత్రలు గత 8 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే బాధ్యత తీసుకుని వేతన నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్లు మంజూరు చేయాలి

రాజాపేట : మండలంలోని కాల్వపల్లి గ్రామంలో స్థలాలు ఉన్న దళితులకు నూతన ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు హేమలత, ఆండాలు, వసంత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోరకంటి బాలచందర్, సర్పంచ్ మాదవిపురుషోత్తమ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాములు తదితరులు పాల్గొన్నారు.

24న ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ : ఈ నెల 24న మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలోని హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 20న(సోమవారం) నిర్వహించనున్న ఐఎన్‌టీయూసీ, అనుబంధ యూనియన్‌ల జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు, అనుబంధ యూనియన్ సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ బ్లాక్ అధ్యక్షుడు సామకూర రాజయ్య, వసీం, నర్సింహ, రాజేందర్, లింగస్వామి, భిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన బత్తిని బాలయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ. 13వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్,గౌడ కులస్తులు పాల జమ్మయ్య గౌడ్,పాల సత్తయ్య గౌడ్,కొండం వెంకటేష్ గౌడ్, మార్క ఆంజనేయులు గౌడ్, కొండం బాలయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీశ్ గౌడ్, పాల బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో మోడ్రన్ ధోబీ ఘాట్లు

- టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరుకానున్న నిధులు
- స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు పంపిన అధికారులు

భువనగిరి : రజక వృత్తిదారులకు శారీరక కష్టాన్ని తగ్గించి వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మున్సిపాలిటీల్లో ఆధునిక ధోబీఘాట్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఒక్కో మున్సిపాలిటీలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో మోడ్రన్ ధోబీఘాట్లను నిర్మించనున్నారు. ధో బీ ఘాట్ల నిర్మాణం కోసం టీయూఎఫ్ఐడీసీ(తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ) నుంచి నిధులు మంజూరు కానున్నాయి. ధోబీఘాట్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ కోసం కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ధోబీఘాట్ల నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆయా కమిటీలను ఆదేశించింది.



భువనగిరిలో అధునాతన ధోబీ ఘాట్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం

స్థలాల గుర్తింపు..

మున్సిపాలిటీ పరిధిలో 5 నుంచి 7 గుంటల స్థలంలో ధోబీఘాట్లను నిర్మించనున్నారు. భువనగిరి మున్సిపల్ కేంద్రంలో పట్టణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్, ప్రజారోగ్యశాఖ ఈఈతో కూడిన కమిటీ స్థలాన్ని గుర్తించి ఎంపిక చేశారు. భువనగిరి మున్సిపాలిటీలో ప్రస్తుతంధోబీఘాట్లు ఉన్న ప్రదేశంతో పాటు రాయగిరిలో మరో ధోబీ ఘాట్లు నిర్మించేందుకు ప్రతిపాదించారు. అలాగే యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూర్, పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లో ఇప్పటికే స్థలాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరైతే ధోబీ ఘాట్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ప్రతిపాదనలు పంపాం



పురపాలక శాఖ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో ధోబీ ఘాట్ల నిర్మాణం కోసం స్థలపరిశీలన చేసి ఎంపిక చేశాం. మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం దోబీ ఘాట్లు ఉన్న ప్రదేశంతో పాటు రాయగిరిలో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపాం. నిధులు మంజూరైతే ధోబీ ఘాట్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తాం.

– నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రశ్నపత్రాల లీకేజీ

రామన్నపేట: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రశ్నపత్రాల లీకేజీ జరిగిందని టీపీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆరోపించారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా రాష్ట్రాన్ని సాధించుకున్న ప్రజలకు తీవ్ర అనాయ్యం జరుగుతుందన్నారు. ప్రశ్నా పత్రాల లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డీ.జమీరోద్దిన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఎజాస్, శివ, మహమ్మద్ జానీ, సంగిశెట్టి బాబు, శంకరయ్య, క్రిష్ణమూర్తి, లింగస్వామి, మహ్మమద్ ఇంతీయాజ్, నర్సింహ, మల్లేష్, జాన్‌రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

మృతుడి కుటుంబానికి పరామర్శ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన చేనేత నాయకుడు కర్నాటి అరవింద్ తండ్రి కర్నాటి చిన్ననర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి శనివారం కర్నాటి అరవింద్‌ను పరామర్శించారు. చిన్న నర్సింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ధనుంజయ్య, డబ్బీకార్ సాహేశ్, గూడురు సర్వోత్తమరెడ్డి, తండ రమేశ్, ఏలే శ్రీనివాస్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

ఏవీఎన్ రెడ్డి గెలుపుపై సంబరాలు

భువనగిరి : ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడం పట్ల శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఈఓ నారాయణరెడ్డిని కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, జిల్లా అధ్యక్షుడు రేపాక ఉమా, రాష్ట్ర కార్యదర్శి సీవీ శ్రీనివాస్, రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీపీయూఎస్ నాయకులు

ప్రభుత్వ సహాయం అందని గడప లేదు : ప్రభుత్వ విప్

గుండాల : తెలంగాణలో సర్కారు సాయం అందని గడప లేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గడపకూ అందించారని చెప్పారు. కంటి ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ వారి అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రాన్ని కంటి వెలుగు పరీక్షలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొందరు జీతగాళ్లు చేసిన తప్పిదాల వల్ల పోటీ పరీక్షల ప్రశ్న పత్రాలు లీకయ్యాయని తెలిపారు. ప్రభుత్వం నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని పరీక్షలను రద్దు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, గిరికత్తుల శ్రీనివాస్, కుంచాల అంజిరెడ్డి, రాంమల్లు, తాండ్ర శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం గణపతి, నాగదేవత, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, కౌన్సిలర్లు దబ్బెటి విజయ, కళ్యాణ్‌చక్రవర్తి, ఆనందమ్మ, గనగాని నర్సింహ, ప్రకాష్‌రాయుడు, రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల తనిఖీ



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న చౌటుప్పల్ ఆర్డీఓ వెంకటఉపేందర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఆయన వెంట చీఫ్ సూపరింటెంట్ విజయభాస్కర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు భయం వీడాలి



మాట్లాడుతున్న ప్రసాద్

రాజాపేట : విద్యార్థులు భయం వీడి చదవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు అప్పాల ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోంటిసోరి పాఠశాలలో దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్రతో పాటు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు భావి భారతం విద్యార్థులదేనని ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను సమాజాన్ని, దేశాన్ని గౌరవించాలన్ని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాంటెండెంట్ దశరథగౌడ్, ప్రిన్సిపాల్ కమలహాసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

మోత్కూరు : టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పరైపాటి యుగేందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం పలు విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగార్థులకు ఉపకార వేతనంతో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులంతా వ్యక్తిగత పనులు చేసుకుంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి తిరుగుతున్నారని అన్నారు. సమావేశంలో విద్యా సంఘాల నాయకులు గుండు శ్రీను, మందుల సురేష్, సోమన్న, మత్స్యగిరి తదితరులు ఉన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

రామన్నపేట : మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి క్రిష్ణవేణి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామంలో శనివారం సుమధుర ఫౌండేషన్, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు చైతన్యవంతులై సాధికారత సాధించాలన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి బలరాం, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ, సూపర్‌వైజర్ హేమలత, సుమధుర ఫౌండేషన్ అధికారి జీవన, హ్యాండ్ ఇన్ హ్యాండ్ నిర్వాహకులు జాన్ క్రిష్టోఫర్, సర్పంచ్ యాదయ్య, విజయ్, శివప్రసాద్, స్వరూప, రమాదేవి, యాదిరెడ్డి, రాజేందర్, కల్పన, మార్కెండేయ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్ష

యాదగిరిగుట్ట రూరల్ : బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తమకు పరిహారం, పునరావాసం కల్పించాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలంలోని లప్పానాయక్‌తండా వాసులు చేపట్టిన దీక్ష శనివారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల గడుస్తున్నా తమకు రావాల్సిన పరిహారం ఇంకా రావాలిసన పరిహారం అందలేదని వాపోయారు. పునరావాసం కోసం ప్రతీ ఇంటికి ఇస్తానన్న ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాతర్‌పల్లి గ్రామంలో పునరావాసానికి సంబంధించిన లే అవుట్‌లను ఇంకా తమకు అందించలేదని అన్నారు. తమకు ఇస్తానన్న హామీలను నెరవేర్చేదాక నిరసన దీక్షలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధీరావత్ బుజ్జి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న లప్పానాయక్ తండా వాసులు

వైభవంగా తిరుమలనాథస్వామి రథోత్సవం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం కొనసాగాయి. ఇందులో భాగంగా సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం దివ్య విమాన రథోత్సవాన్ని ఘనంగి నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని దోపు గుట్టల వరకు భాజా భజంత్రీలు గిరిజనులు సాంప్రదాయ నృత్యాల మధ్య స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, ప్రీతం గౌడ్, రంగా రామాగౌడ్, గుల్లని మహేష్, జమాలొద్దిన్,బూడిద రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తిప్పారం భాను ప్రకాష్, సాయి కుమార్ గౌడ్, గోలిపల్లి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



బొమ్మలరామారం: రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు

ఆలయ వార్షిక బ్రహోత్సవాలు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయ వార్షిరక బ్రహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పందిల్ల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ, నవగ్రహ, వాస్తు పూజ, మంటపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, ఉత్సవాల సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ముత్యాలమ్మతల్లికి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, మొగిలి సత్తయ్య, కసుతాల శశిధర్‌రెడ్డి, తాటిపాముల స్వామి, ఠాకూర్ బలరాం సింగ్, రంగయ్య, రావిటి సతీష్, మధు, ఉపేంద్రచారి, సోమయ్య పాల్గొన్నారు.



రామన్నపేట : ధ్వజారోహణ పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భువనగిరి : పట్టణంలోని దేదీప్య హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు కార్యక్రమంలో కరస్పాండెంట్ రంగారావు, ప్రిన్సిపాల్ శేషగిరిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ బ్యాంకు జనరల్ మేనేజర్ మంజు శర్మ, రీజనల్ మేనేజర్ విజయసారథి అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో శనివారం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బ్యాంకు అందించే రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం బ్యాంకు నుంచి రుణాలు పొందిన పలువురికి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మరపు సురేష్, భువనగిరి శాఖ చీఫ్ మేనేజర్ రావిశేఖర్, రీజనల్ ఆఫీస్ ఉన్నత అధికారి బద్రు, ఉప సర్పంచ్ ర్యాకల సంతోష, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

'చంద్రుడు లేని ఆకాశం' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవి పారుపల్లి నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన కవి గజ్జెల రామకృష్ణ రచించిన 'చంద్రుడు లేని ఆకాశం' పుస్తకాన్ని శనివారం కవి పారుపల్లి నర్సింహ, నిజాం కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ తడక యాదగిరి, చేనేత జన సమైఖ్య రాష్ట్ర నాయకులు చింతకింది రమేశ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవి తమ స్వీయ అనుభాలను కవిత్వంగా మలిచారని కొనియాడారు. నిజజీవితంలో జరిగే సంఘటనలు, వాస్తవాలకు ప్రతిబింబంగా కవితలు నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కవి, గుంటి దయానంద్, సత్యనారాయణ, మహేశ్వర్ పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు..!

- నాసిరకంగా సీసీ రోడ్ల పనులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

గుండాల : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేస్తోంది. ముఖ్యంగా సీసీరోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అయితే కాంట్రాక్టర్లు నిర్మాణాల్లో నాణ్యత పాటించకపోవడంతో నిర్మాణ దశలోనే నెర్రెలు బారుతున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికాలు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి ఇటీవల రూ.25 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టారు. అయితే సదరు కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన మెటీరియల్ వాడకపోవడం, వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడంతో రోడ్లు పగిలి పోతున్నాయన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పది కాలాల పాటు నాణ్యతగా ఉండాల్సిన రోడ్లు వేసిన వారం, పది రోజులలోనే ధ్వంసమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. నాసిరకంగా రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నా సంబంధిత అధికారులు దగ్గరుండి పనులు చేయించకపోవడంతో ఇష్టానుసారంగా సీసీరోడ్లు వేయడం, నాణ్యత లోపించి కనిపించడంతో రోడ్డు నిర్మాణం ఎన్నాళ్లుండేనా అంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీరోడ్ల నిర్మాణం దగ్గరుండి నాణ్యతగా పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నూనెగూడెంలో నెర్రలుబారిన సీసీరోడ్డు

పర్యవేక్షణ చేపడుతున్నాం

మండలంలో చేపడుతున్న పనులపై పర్యవేక్షణ చేపడుతున్నాం. నాణ్యత గల మెటీరియల్‌తో పాటు వాటర్ క్యూరింగ్ సక్రమంగా ఉండేలా పనుల్లో నాణ్యత పాటించేలా చర్య తీసుకుంటున్నాం.

– దామోదర్, పంచాయతీ రాజ్ ఏఈ

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్‌పాస్ మేళాను నార్కట్‌పల్లి డిపో పీహెచ్‌సీ క్యాంప్ ఇన్‌చార్జ్ బి.రామచంద్రం, సర్పంచ్ కొర్పూరి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 మంది దివ్యాంగులకు 50శాతం రాయితీ పాసులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పి.కృష్ణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గాదె వెంకటేశ్వర్లు కుమారుడు గాదె వెంకట దశరథ శనివారం మోత్కూరు శాఖా గ్రంథాలయానికి ఐబీటీ, ఎస్‌బీటీ, గేట్, ఐఈఎస్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను ఇంటర్మీడియట్ భౌతిక రసాయన, గణిత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, గ్రంథాలయ ఇన్‌చార్జ్ చిలుకమర్రి బాబుచారి, హరినాథ్ ఉన్నారు.

వృద్ధుల సంక్షేమమే ధ్యేయం



విత్తనాల ప్యాకెట్లు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

భూదాన్‌పోచంపల్లి : వృద్ధుల సంక్షేమమే హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ధ్యేయమని సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ షరీక్ అన్నారు. మండలంలోని భీమనపల్లి, మెహర్‌నగర్ గ్రామాల్లోని వృద్ధులకు, రైతులకు శనివారం ఆ సంస్థ ఆధ్వర్యంలో ఐదు రకాల కూరగాయల విత్తనాలు, వర్మీ కంపోస్ట్ ఎరువును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే వేసవిలో కూరగాయలను పండించుకునేందుకు బీర, మెంతి, కొత్తిమీర, సుక్కకూర, గొంగూర విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు స్వరూప, కవిత పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

తుర్కపల్లి : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీవైస్ చైర్మన్ బీకునాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మాధాపూర్ గ్రామంలో రూ. 25 లక్షల ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో, సర్పంచ్ యాటపోశమణి పెంటయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొమ్మిరిశెట్టి నర్సింహులు, ఉపసర్పంచ్ సీతరాజు, హన్మంత్‌రావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.